విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 23, సెప్టెంబరు -2024 4 పేజీలు

ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం మెట్ట ప్రాంత రైతులు పండించుకున్న సజ్జలు వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ కృష్ణారెడ్డి పల్లె రైతులతో కలిసి రైతు సంఘ నాయకులు నిరసన తెలిపారుఈ సందర్భంగా రైతు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతాల్లో రైతుల పండించిన సజ్జ వేరుశనగ పంటను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించి డిమాండ్ చేశారు దళారీ వ్యవస్థతో సజ్జ పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక పంట పండించిన రైతు దోపిడీకి గురవుతున్నారు అన్నారు వేరుశనగ పండించిన రైతులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు మండల వ్యవసాయ అధికారులు పట్టి పట్టినట్టు ఉండడంతో వేసిన పంటను నిల్వ చేసుకోలేక అప్పులు తీర్చలేక కడప జిల్లాకు వెళ్లి సరైన గిట్టుబాటు ధర లేకపోయిన అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి రైతు వేసుకున్న ప్రతి పంటకు భరోసా కేంద్రాల ద్వారా సరైన గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రైతులు స్థానికులు పాల్గొన్నారు.

టీడీపీ వందరోజుల పాలనకు ప్రతిపక్షాలు ప్రభావితం

మంత్రి నారాయణ, వేమిరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న బుచ్చి నగర కౌన్సిలర్లు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 100 రోజుల పాలనచూసి ప్రభావితులైన వైసిపినాయకులు తెలుగు దేశం పార్టీలోకి చేరేందుకు వస్తున్నారని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఆదివారం నెల్లూరులోని విపిఆర్నివాసంలో బుచ్చి నగర పంచాయితీకి చెందిన ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజతో సహా ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి వీడి టిడిపిలోకి చేరిన కత్తి నాగరాజు, పఠాన్ నస్రీన్, రాచూరి సత్యం, ప్రసాద్, రహమత్ శ్రీదేవిలకు మంత్రి నారాయణ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రినారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించడంతో అభివృద్ధి జరగలేదన్నారు.గత ప్రభుత్వ చేతకానితనం కారణంగా స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాబటుకోలేక పోయిందన్నారు. ప్రజాసేవ చేయాలన్న తపనతో రాజకీయాలలోనికి వచ్చి తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో స్థానిక ప్రజా ప్రతినిధులు టిడిపి లోనికి వస్తున్నారని తెలిపారు. నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోనిబుచ్చినగం పంచాయతీకి తెలుగుదేశంపార్టీఅధికారంలోనికి వచ్చాక1 కోటి 42 లక్షలునిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. టిడిపి పాలనలో బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని కొత్తగా టిడిపి లోనికి చేరిన కౌన్సిలర్లు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూబుచ్చి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న మున్సిపల్ ఛైర్మన్ కౌన్సిలర్లను అభినందించారు. అపార్థాలుఅపోహలకు తావివ్వకుండా పాత కొత్త టిడిపి నాయకులు సమన్వయంతో కలిసిపని చేయాలని కోరారు. ఇన్నాళ్లు నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని బుచ్చి పట్టణం మంత్రి నారాయణ సహకారంతోరానున్న ఐదేళ్లలో ప్రగతిపథంలో దూసుకెళుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాహిత కార్యక్రమాలతో జనరంజక పాలన చేస్తున్న చంద్రబాబుకి అండగా నిలవాలనిఎమ్మెల్యే టిడిపి నాయకులకుపిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతూ బుచ్చి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గార్ల నాయకత్వంలో టిడిపిక్రమశిక్షణగలకార్యకర్తలుగా పని చేస్తామన్నారు. పార్టీలోని సీనియర్ల సలహాలు సూచనలు తీసుకుంటూ బుచ్చి పట్టణ అభివృద్ధి కోసం పాటు పడతామన్నారు.ఈకార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బుచ్చిరెడ్డి పాళెనికి చెందిన పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత స్వార్థం కోసం వీడిన వారితో పార్టీకి నష్టం లేదు

వైసీపీ నేతల సమావేశంలో మాజీ మంత్రి అనిల్ కుమార్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వ్యక్తిగత స్వార్థం కోసం వీడిన వారితో పార్టీకి నష్టం లేదని మాజీ మంత్రి అనిల్ కుమార్, నెల్లూరు నగర నియోజకవర్గఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపేర్కొన్నారు. నెల్లూరు ఎంసీఎస్ కల్యాణమండపంలో మాజీ మంత్రి అనిల్ కుమార్, నెల్లూరు నగర నియోజకవర్గఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నెల్లూరునగర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు కార్పొరేటర్లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిన వారందరూ వారి వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీని వీడి వెళ్లి పోయారని తెలిపారు. తానుమంత్రిగాఉన్నసమయంలో ఏనాడు రాజకీయ కక్షలకుపోలేదనితెలిపారు.ఈరోజు అధికార పార్టీ నేతలు తమ కార్యకర్తలని ఇబ్బందిపెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనుంచి ఎవ్వరు వెళ్లిన పార్టీకి ఎలాంటి నష్టం లేదని.. పార్టీలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని అన్నారు.నగర నియోజకవర్గం ఇన్చార్జిగా జగన్మోహన్ రెడ్డిఎమ్మెల్సీ చంద్రశేఖర్రెడ్డిని నియమించారనివారి ఆదేశాల మేరకు ప్రతి వైసీపీ కార్యకర్త పనిచేయాలని తెలిపారు. ఇకనుంచి తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా

2

రోడ్డు ప్రమాదంలో తాతా మనవడు మృతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుటూరు పెదకొండయ్య (పొదుగు నాయుడు) (73) ఆయన మనవడు దినేష్(10) ఇద్దరు మృతిచెందారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో విజయవాడలో టిప్పర్ ఢీకొట్టడంతో మనవడు దినేష్ అక్కడికక్కడే మరణించారు. తీవ్ర గాయాలైన పెద కొండయ్య హాస్పటల్లో చికిత్స పొందుతూ ఆదివారంఉదయం 7 గంటల సమయంలో పెద కొండయ్య విజయవాడలో మరణించారు. మృత దేహం స్వగ్రామం అయ్యవారిపల్లికి ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తీసుకొస్తున్నట్లు సోమవారం స్వగ్రామంలో అంత్యక్రియలు జరుగుననిబంధువులు తెలిపారు అయ్యవారిపల్లి తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఉప్పుటూరి పెద్ద కొండయ్య మరణించటం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మాదాల. లక్ష్మీనరసింహం మాలకొండ మాజీ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ చెరువుపల్లి. మాల్యాద్రి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల.భాస్కర్ కొంకా రమేష్ కాకుమాని హర్ష గుత్తా. కొండయ్య ఓలేటి. నరసింహం బక్క ముంతల.మాల్యాద్రి చెంచు శ్రీనివాసులు బండారు. సోమరాజు తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అవినీతిరహిత,వివాద రహిత కోవూరే నా అజెండా-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గత ప్రభుత్వంలోనాయకుల్లా అక్రమ గ్రావెల్ తవ్వకాలు అక్రమ ఇసుక అమ్మకాలకు టిడిపి నాయకులు దూరంగా వుండాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం రేబాల గ్రామంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఇల్లిల్లూ తిరిగి 100రోజుల పాలనలో చంద్రబాబు నాయుడు పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరు వివాద రహిత కోవూరుకు కట్టుబడి ఉన్నట్టు తెలిపారు. అవినీతి అక్రమాలను సహించనన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇంటింటికెళ్లి 100 రోజుల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అమలు అవుతున్నసంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. రాష్టాభివృద్ధి కోసం అలసట లేకుండా శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు గారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి నాయకుడు కార్యకర్త పని చేయాలన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోనికి వచ్చాక అమలుచేసినపెన్షన్పెంపుదల, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలతో చంద్రబాబు నాయుడుపై ప్రజలలోవిశ్వాసంపెరిగిందన్నారు. ఎన్నికల హామీ అమలులో భాగంగా రానున్న దీపావళికి అక్క చెల్లెమ్మలకుఉచిత సిలిండర్లుయివ్వనున్నారన్నారు. స్థానికుల అభ్యర్థన మేరకు విపిఆర్ఫౌండేషన్ సౌజన్యంతో మరో రెండు వారాలలో రేబాల ప్రాంతంలోకాలువలలోపూడికలు తీసేందుకురెండుప్రొక్లెయిన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోవూరునియోజకవర్గ ప్రజానీకం కోసం నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు యర్రంరెడ్డిగోవర్ధన్ రెడ్డి, ఏటూరిశివరామకృష్ణారెడ్డి రేబాల సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంవి శేషయ్య, బత్తులహరికృష్ణ, సూరాశ్రీనివాసులు రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, సయ్యద్ రియాజ్, బుచ్చి తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత స్వార్థం కోసం వీడిన వారితో పార్టీకి నష్టం లేదు

(మొదటి పేజీ తరువాయి)
ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూనెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వైసిపిని వీడిన వారితో పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు.పార్టీలో ద్వితీయశ్రేణినాయకులకుఅవకాశంకల్పిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నాప్రజలకు ఇచ్చినహామీలను గాలికోదిలేసిందన్నారు. అధికార పార్టీకి ఏడాది టైం ఇస్తున్నాననిఈ ఏడాదిలోగా ప్రజలకు ఇచ్చిన హామీలనుఅమలుచేయకపోతేప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.నెల్లూరు నగరంలో ఏ కార్యకర్తకు కష్టంవచ్చిన అందుబాటులోఉంటూసేవలందిస్తానని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి అనిల్ కుమార్ ని,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు సన్మానించారు.

ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణం పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వంలి " 3వ రోజు కార్యక్రమం కందుకూరు పట్టణంలో పోతురాజు మిట్ట ప్రాంతంలో జరిగింది.ముందుగా వార్డు నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.. పోతురాజు స్వామి గుడి వద్ద జరిగిన పూజా కార్యక్రమములో పాల్గొన్నారు...పట్టణ పరిధిలోని పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇంటింటికి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు, స్టిక్కర్లును ప్రజలకు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల ఎన్ డి ఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు ఒక్కోటిగా అమలుపరుస్తూ " అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగా డీఎస్సీ" , ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అమలు చేస్తామని, అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లకు శ్రీకారం చుడుతున్నామని, దీపావళి పండుగ నుంచి ఉచితంగా మహిళలకు మూడు సిలిండర్లు పథకం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. గతంలో పట్టణంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీన పరుచుకొని పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి పట్టణంలో 2 సెంట్లు స్థలాన్ని, సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 4.00 లక్షల రూపాయలు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారుముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యను 6 నెలలో ఈ ప్రాంతం నుంచి ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతానికి తరలిస్తానని హామీ ఇచ్చారు.సభానంతరం ప్రజల నుంచి శాసనసభ్యులు వారు నేరుగా అర్జీలు స్వీకరించి వాటిని త్వరగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు..ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ కె.అనూష, ఎమ్మార్వో ఇక్బాల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు విడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి వార్డు నాయకులు మంగపాటి శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ వెంకటేశ్వర్లు, షేక్ సలాం కోటపూరి శ్రీనివాసులు, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, వివిధ కమిటీల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అక్టోబర్ -1 భూ బాధితుల జిల్లా స్థాయి బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బద్వేలు : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలు, ప్రభుత్వ భూములు అన్నిక్రాంతం మితిమీరిగా జరిగాయని ఆ భూములను పరిరక్షించి అర్హులైన నిరుపేదలకు దళితులకు ఇవ్వాలని గత ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములను రాత్రికి రాత్రి పేదల భూములను ఆన్లైన్ చేసుకొని వారిపై దౌర్జన్యం చేసి అనేకమంది పోయే అక్రమ కేసులు బనాయించాలని అలాంటి భూ బాధితుల పక్షాన సిపిఐ గా పోరాట నిర్వ హించాలని అందులో భాగంగా అక్టోబర్ ఒకటో తేదీన సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయం జేవి భవనం నందు పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు అధ్యక్షతన ఏరియా జనరల్ బాడీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బద్వేల్ బస్తి అవుతున్న తరుణంలో ప్రభుత్వ భూములకు రెక్కలు వచ్చాయని గత వైసిపి ప్రభుత్వం నాయకులు అధికార దర్పాన్ని అడ్డుపెట్టుకుని కాశీనాయన మండలం అక్కెం గుండ్ల నుండి అట్లూరి వరకు వేలాది ఎకరాల భూములను బినామీ పేర్లతో పొంది కంచెలు వేసుకొని అనేక రకాల పంటలు పండించుకుంటున్నారని వీరందరూ కూడా స్థానికేతరులు అధికంగా ఉన్నారన్నారు. ఆ మండలంలో ఉన్నటువంటి పేదలకు దళితులకు ఒక్క ఎకరం భూమి ఇచ్చిన దాఖలాలు లేవని కుటుంబాలు పెరుగుతున్న దళితుల కష్టాలు తీరలేదని బద్వే లు, పోరుమామిళ్ల విస్తరించడంతో భూముల రేట్లు అమాంతంగా పెరిగిపోయాయన్నారు.

మెడికల్ విద్యపై చంద్రబాబు డేగ కన్ను : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మెడికల్ విద్యను నాశనం చేసి-పేద విద్యార్థులకు మెడికల్ విద్యను అందని ద్రాక్షా చేస్తున్న చంద్రబాబు యువగలం పాదయాత్రలో మేము అధికారంలోకి వస్తే 107,108 జీవోలను రద్దు చేస్తామన్నా నారా లోకేష్ ఎక్కడ మెడికల్ విద్యను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచనచంద్రబాబు విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళాశాలలను గుజరాత్ మోడల్ పద్ధతిలో ఆ రాష్ట్రంలో 37 మెడికల్ కళాశాలుఉంటే 6మాత్రమే ప్రభుత్వ మెడికల్ కళాశాలలుగా ఉన్నాయయని మిగతావన్ని ప్రెవేట్ వారిచేతిలో ఉన్నాయి అదేపద్ధతిలొ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మెడికల్ కళాశాలను ప్రెవేట్, కార్పొరేటర్ సంస్థలకు ధరదాత్తం చేసే యోచనటిడిపి ప్రభుత్వ కూటమి ప్రయత్నం చేస్తుంది.ఇది చాలా కుట్ర కార్పొరేట్ శక్తులకుపంట పండ్డినట్టే చంద్రబాబు పరిపాలన లొ ప్రెవేట్ కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తున్నారు చంద్రబాబు2015లో తను అధికారం లొ ఉన్న సమయం లొ చిత్తూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాల ఆపోలో కంపెనీ వారికీ జీవో నెం 125 తీసుకొచ్చి 3 ఏళ్ళు లిజ్ కి ఇచ్చేసాడు తరువాత 2016,జీవో 40 తీస్కొని వచ్చి ఏకంగా 30 ఏళ్ళు లిజికి ఇచ్చాడుఇటీవల నెల్లూరు మెడికల్ కాలేజ్ పులివెందుల మెడికల్ కళాశాలలో 50 సీట్లు భర్తీ చేయా లని కోరితేచంద్రబాబుఎన్ఎంసికి 50 సీట్లు భర్తీ చేయలేముఅని లేఖ రాయడం చాలాదుర్మార్గమని చంద్రబాబు ఒక టీంవేసి గుజరాత్ తరహాలో ప్రెవేట్ వారికీ ఇవ్వాలని కుట్ర చేస్తున్నా రన్నారు. గత ప్రభుత్వం మెడికల్ విద్యార్థులను భవిష్యత్తు కోసం 5 నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకోని రావడం జోవో సెల్ఫ్ ఫైనాస్ 15, 20,లక్షలు ప్రవేశ పెట్టి సీట్లు భర్తీ చేసారు.అప్పుడు ప్రతిభ ఉన్న నీట్ పరీక్ష లలో మంచి ర్యాంకు వచ్చిన రిజర్వేషన్ పొద్దుతున్న మైనార్టీ విద్యార్థులు దెబ్బ తిన్నారని, అపుడు 50% ప్రభుత్వమే ఎంబిబిఎస్ సీట్లు అమ్మడంసరికాదు అనిఏఐఎస్ఎఫ్ ఇతర వామపక్ష సంఘాల వారు పోరాటాలు చేసారు. పైగాప్రతిపక్షంలొటీడీపీజనసేన బీజేపీ కూడా ఎలా ప్రభుత్వమే ఎంబిబిఎస్ సీట్లు అమ్ముతారా అనివైద్య విద్యా వ్యాపారం చేస్తున్నారని పెద్ద పెద్దగా అరిచి గోల పెట్టారు.కానీ కూటమి అధికారంలొకివచ్చాకమాట మర్చిమెడికల్ విద్యను ప్రైవేట్ పరం చేయడంసరియైంధ్ది కాదన్నారు.పైగా నారా లోకేష్ యువ గళం పాదయాత్ర లొ చెప్పాడు మేమే అధికారం లొ వస్తే 100 రోజులలోనే జీవో 107,108,రద్దు చేస్తా అని ఇపుడు ఏకంగా ప్రెవేట్ వ్యక్తులకు అప్పాజెప్పాలని చూడడంఎంత మోసంపైగా వైద్యంశాఖమంత్రిసత్యకుమార్ సిగ్గు లేకుంగా చాలేజ్ చేస్తారా? అని లెటర్ వ్రాసము ఎందుకు కంటే 5 మెడికల్ కళాశాల పూర్తి కాలేదు అని సాకు చెబుతారా మీరు దళితులు వెనుక బడిన మైనార్టీలకు ద్రోహంచేయాలని చుస్తే చూస్తూ ఊరుకోమని పోరాటాలకు సిద్ధం అవుతాం అని తస్మాత్ జాగ్రత్తని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 107,108 రద్దు చేసి, రాష్ట్రములొ ఉన్న ప్రభుత్వం మెడికల్ కళాశాలు మౌళిక సదుపాయాలు కల్పించి, పోస్టులు భర్తీ చేసి,పూర్తి భవనాలను నిర్మించి, ఎంబిబిఎస్ సీట్లు లను భర్తీ చేయాలనీ ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పేద ప్రజల సంక్షమమే ప్రభుత్వ లక్ష్యం

రాజంపేట టిడిపి నియోజకవర్గ నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం

విశాలాంధ్ర- వీరబల్లి: పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షమమే కూటమి ప్రభుత్వం లక్షమని రాజంపేట టిడిపి నియోజకవర్గ నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఆదివారం వీరబల్లి మండలంలోని పెద్దివీడు రెడ్డివారిపల్లి హైస్కూల్ నందు మండల టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి, సురేంద్రారెడ్డి అధ్యక్షతన వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుగవాసి సుబ్రమణ్యం పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తారని తెలిపారు.తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి మాట్లాడుతు వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ఇంటింటికి తీసుకెల్లి అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక కార్యకర్త కష్టపడాలని తెలిపారు. తాటిగుట్ల సురేంద్రారెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని అన్నారు.సంగంవాండ్ల పల్లి, కాలానికి చెందిన మహిళలు మాట్లాడుతూ త్రాగడానికి నీటి కొరత తీవ్రంగా ఉన్నది రోళ్లమడుగు నీరు మా కాలనికి వచ్చే విదంగా చర్యలు చేపట్టాలని మనవి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పద్మనాభిరెడ్డి,రామ్మోహన్ రెడ్డి, నేతి ఆంజనేయులు,సర్పంచ్ ఆంజనేయులు ,నాగ సుబ్బయ్య,గోవింద రెడ్డి, రాయ వెంకటరమణ,పెద్దివీడు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నా తుది శ్వాస వరకు తెలుగుదేశం పార్టీలోనే...

విశాలాంధ్ర-కావలి : నా తుది శ్వాస విడిచే వరకు తెలుగుదేశం పార్టీతోనే నా ప్రయాణం కొనసాగుతుందని నా చితి మంటల పై కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఉంటుందని పార్టీకి నా జీవితకాలంలో ఎప్పుడు ద్రోహం చేయలేదని నాపై ఆరోపణలు చేసినవారు కాణిపాక విగ్నేశ్వరుడి ఆలయం వద్ద ప్రమాణానికి సిద్ధమా అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర సవాల్ విసిరారు. ఆదివారం పట్టణంలోని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు నివాసంలో ఆయనతో కలిసి మాట్లా డుతూ మా సమస్యలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా ,ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించుకుంటే అడ్డంగా నరుకుతానని కొందరు మాట్లాడటం బాధాకరమని తెలిపారు. 1982 మార్చి 29 తేదీన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు కావలి నుండి వెళ్లి ఆయన సమక్షంలో పార్టీలో చేరిన అతి కొద్ది మందిలో నేను ఒకడినని తెలిపారు. నేను ఒక అమ్మ అబ్బకి పుట్టిన వాడిని కాబట్టే నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా సిన్సియర్ గా సేవలందిస్తున్నారని తెలిపారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ తరఫున పాతలపల్లి వెంగళరావు పోటీ చేసిన ఆ తర్వాత,ముప్పల నారాయణ పోటీచేసిన పార్టీకే పని చేశానని తెలిపారు. 1994లో నా రాజకీయ గురువు గొట్టిపాటి కొండపనాయుడుకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే ఎన్.టి రామారావు నిర్ణయం మేరకు ఆనాడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వంటేరు వేణుగోపాల్ రెడ్డి కే నేను సపోర్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత మాదాల జానకిరామ్ , బీద మస్తాన్ రావు, కాటం రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పోటీచేసిన అంకితభావంతో పనిచేశానని అన్నారు. మొన్నటి ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీకి నా సాయ శక్తుల కృషి చేశానని తెలిపారు. గత 2019లో వైసిపి గెలిచిన సమయంలో కావలిలో తెలుగుదేశం క్యాడర్ చెల్లా చెదురు అయితే కనీసం వైసిపి వారికి ఎదురుగా మాట్లాడేందుకు కూడా ముందుకు రాని పరిస్థితులలో నేను మరికొందరు కలసి కొద్ది రోజులపాటు వైసీపీపై పోరాటం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలానే కరోనా సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సహాయ సహకారాలు అందించగా నేను నాతోపాటు మరికొందరు నాయకులు సొంత నిధులను హెచ్చించి కావలి పట్టణంలో 18 వేల కుటుంబాలకు నిత్యవసర ,కూర గాయలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత కావలి టిడిపి ఇన్చార్జ్‌గా సుబ్బానాయుడు వచ్చారని ఆ తరువాత వంద లాదిమంది కార్యకర్తలు రోడ్డు ఎక్కారని తెలిపారు. అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని మహానాడు, రాష్ట్రానికి ఇదేం కర్మ, సభ్యత్వ నమోదు, యువ గళం పాదయాత్ర చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశామని అన్నారు. అలానే నేను పార్టీ నుంచి ఏది ఆశించిన వాడిని కాదని నా స్వంత నిధులను హెచ్చించి మరి పార్టీకి సహాయ సహకారాలు అందించా నని తెలిపారు. అలానే కొందరు నేను పార్టీకి ద్రోహం చేసినట్లు మాట్లాడడం చాలా బాధాకరమని వారు నిరూపిస్తానని తెలియజేస్తే కాణిపాక విగ్నేశ్వరుని దగ్గర ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మా సమస్యలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు కు తెలియజేయడం జరిగిందని అనంతరం రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు , పార్టీ ముఖ్య నాయకులు కిలారి రాజేష్ లను కలిసి విన్నవించుకుంటే అడ్డంగా నరికేస్తానని తెలపడం దేనికి సంకేతం అని తన ఆవేదనను వ్యక్తం చేశారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడమే నా ముందు నా లక్ష్యమని టీడీపీ కోసం తుది శ్వాస వరకు అహర్నిశలు కష్టపడ తానని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమిపాలన అద్భుతంగా ఉందని చంద్రబాబు నాయుడు చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు.



ఆయిల్ ఫ్యాక్టరీలు వివక్షత విడనాడాలి

విశాలాంధ్ర -ముత్తుకూరు : పంటపాలెం పరిధిలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీలు యాజమాన్యాలు స్థానికంగా వివిధ వర్గాలకు సహకరించడంలో వివక్షత చూపుతున్నారని అలాంటి దానిని తక్షణం విడనాడాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పంటపాలెం పంచాయతీ పరిధిలోని 11 పామాయిల్ ఫ్యాక్టరీల అధికారులు సిబ్బంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛత సేవ కార్యక్రమంలో పాల్గొన్నాయి. గ్రామంలోని ప్రతి వీధిలో ఉన్న చెత్తను తొలగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం వంటి కార్యక్రమాలను చేయడం తనకు ఎంతో సంతోషం కలిగించింది అని పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అయితే పామాయిల్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు స్థానిక పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి అర్హతను బట్టి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. అయితే ఫ్యాక్టరీలో యాజమాన్యాలు కొందరికి కొమ్ముకాస్తూ మరికొందరిని ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. ఆయిల్ ఫ్యాక్టరీల యాజమాన్యాల పద్ధతులు మార్చుకోవాల్సి ఉంటుందని ప్రతి ఒక్కరిని అభివృద్ధి చేసేందుకై ఆయా యాజమాన్యాలు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే పంచాయతీ అభివృద్ధికి అలాగే పంచాయతీలోని సమస్యలు పరిష్కారానికి పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉంటుందని ఆయన కోరారు. ఈ సందర్భంగా పామాయిల్ ఫ్యాక్టరీల జనరల్ మేనేజర్లు, హెచ్ ఆర్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక టిడిపి నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతికి ప్రత్యేక ప్రణాళికతో బోధన

- షెడ్యూల్ విడుదల చేసిన డీఈవో రామారావు

- ఆదర్శంగా ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి కృషి

విశాలాంధ్ర - కొండాపురం : వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు చర్యలు చేపట్టారు. సెప్టెంబర్ 17 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం 5 గంటలు వరకు ప్రత్యేక తరగతుల నిర్వహించే విధంగా షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సమయంలో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ, సబ్జెక్టు వారీగా పరీక్షలు నిర్వహించనున్నారు. డీఈవో చర్యలతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే జూన్ నుంచే పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉమ్మడి కావలి డివిజన్ పరిధిలోని చిలకలమర్రి జెడ్పీ హైస్కూల్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి. గత విద్యా సంవత్సరం ఆపాఠశాలలో చేరిన ఆయన ఆ ఏడాది కూడా ఇలాగే ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేశారు. అదనపు సమయంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, సులవుగా మార్కులు సాధించే పద్ధతులు, మెలకువలు నేర్పిస్తూ ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

నేడు కొండాపురంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పర్యటన

విశాలాంధ్ర- కొండాపురం : ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కొండాపురం మండల పర్యటనలో భాగంగా ఎప్పట నుండో వేచి చేస్తున్నటువంటి ఈ యొక్క ఆర్ అండ్ బి (ఓలేటి పాలెం - కొండాపురం) డబల్ రోడ్డు గూర్చి, కాకర్ల సురేష్ చేతుల మీదగా శిలాపలక ఆవిష్కరణ శంకుస్థాపన అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం జరుగుతుంది. అలాగే నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని మండల కేంద్రమైన కొండాపురంలో ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. హెడ్ క్వార్టర్‌లో గల బిసి కాలనీలో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కరపత్రాలు పంచుతారు, అనంతరం అక్కడే బోజన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.కొండాపురం మండలంలోని కూటమి (బిజెపి టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు ప్రతి ఒక్కరుపాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

గ్రామీణ పేదల ఆరోగ్యమే లక్ష్యం : లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ధ్యేయం

విశాలాంధ్ర-ముత్తుకూరు : గ్రామీణ పేదల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే రైల్టెల్ వారి జీవన్ ఆయుష్క ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని వసంత లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలం నెలిమెట్ట కండ్రిగ ప్రాథమిక పాఠశాలలోరైల్టెల్, వసంత లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవన్ ఆయుష్క ప్రాజెక్ట్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 145 మంది గ్రామీణ పేద ప్రజలు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో అర్హత కలిగిన వైద్యులు, సాంకేతిక నిపుణులచే వివిధ రకాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ఆరోగ్య సంరక్షణను మెరుగు పరచడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యం. రైల్టెల్, వసంత లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ కలిసి జీవన్ ఆయుష్క ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ పేద ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించబడుతున్నాయి. వసంత లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, గ్రామీణ పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా, సుదీర్ఘకాలంగా సామాజిక సేవల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్, డాక్టర్ మాల్యాద్రి , డాక్టర్ సిరి దీప్తి ,ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి 100 రోజులు పరిపాలన బేస్...

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా...మాలేపాటి

విశాలాంధ్ర-కావలి : వందరోజుల కూటమి ప్రభుత్వ పరిపాలన భేష్ గా ఉందని ప్రజలు విజయోత్సవాలు చేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , కావలి టిడిపి మాజీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు. ప్రజలకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తానని మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే జులై ఒకటో తేదీన మూడు వేలు కలిపి 7వేల రూపాయలు ప్రజలకు అందజేశారని తెలిపారు. అలానే గత నెలలో ఒకటో తేదీ ముందే పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో వాలంటీర్లను పెట్టి పెన్షన్ కోతలు విధించిందని ఇప్పుడు సచివాలయ ఉద్యోగులచే పెన్షన్ పరిపూర్ణంగా అందిస్తున్నామని తెలిపారు. కావలిలో ఉండేది తెలుగుదేశం పార్టీ ఒకటేనని ఇక్కడ ఏ వర్గాలు లేవని ఒకే వర్గం చంద్రబాబు నాయుడు వర్గమని తెలిపారు. గతంలో తాను టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ఎంతో మంది నాయకులు నన్ను నమ్మి రోడ్డుమీదకి వచ్చారని వారందరికీ నేను ఎప్పుడు అందుబాటులో ఉంటానని వారికోసం పనిచేసేందుకు ఎంత దూరమైనా సిద్ధమని తెలిపారు. గతంలో ప్రజా

సమస్యలపై పోరాడిన నాపై 16 కేసులు బనాయించారని ప్రజల తరపున పోరాడిన ప్రతి నిరసనకు ఒక కేసు నమోదు చేశారని తెలిపారు. వైసిపి వారికి ఎవరు పనిచేసినా ఒప్పుకునేదే లేదని తెలిపారు.

బీద రవిచంద్ర సారథ్యంలోనే తుమ్మలపెంట , దగదర్తి బుచ్చి, ఇస్క పల్లి రోడ్డులు మంజూరు..

గత తెలుగుదేశం ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ బాబు తో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పోరాడి తుమ్మలపెంట , దగదర్తి బుచ్చి, ఇస్క పల్లి రోడ్డులను మంజూరు చేయించారని తెలిపారు. అలాగే అనాడు ఆయన నియోజకవర్గంలోనే సాగునీటి కెనాల్స్ పై పాదయాత్ర నిర్వహించి అనేక కెనాల్స్ వర్క్ ఆర్డర్లు,నిధులు మంజూరు చేయించిన ఘనత కూడా రవిచంద్రదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాలే విజయ్ కుమార్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ కృష్ణకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-అనంతసాగరం : ప్రజల్లో మమేకమవుతూ అనంతసాగరం మండల స్థాయిలో ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, 25 సంవత్సరాలకు పైగా పాత్రికేయ వృత్తిలో చేసిన సేవలను గుర్తించి సెప్టెంబర్ 14న బెంగుళూరు లో సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మన్ శివారాజు చేతులు మీదుగా రిపోర్టర్ కృష్ణకు భారత సేవా రత్న పురస్కారం అందుకున్న సందర్భంగా ఆదివారం సోమశిల క్రీస్తు సంఘం చర్చిలో పాస్టర్ ఐ.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ టు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అనంతసాగరం ఉన్నత పాఠశాలహై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బట్రెడ్డి లక్ష్మి ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ టు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రిపోర్టర్ కృష్ణ విలువలు గల వ్యక్తినని కొనియాడారు. నిరుపేదలకు అండగా ఉంటూ సామాన్యుల సమస్యలపై తనదైన శైలిలో బలం ఇప్పుతూ మానవత్వాన్ని దాటుకున్నారని తెలిపారు.మండల విద్యాశాఖలో లోటుపాట్లు చూసుకోమని ముందుగా తెలియపరిచేటువంటి విలేకరి దొరకడం మన అదృష్టం అని ఆయన అన్నారు. ఆయన చేసిన విశేష సేవలను గుర్తించిన సోమయాజుల ఫౌండేషన్ భారత సేవారత్న అవార్డు కృష్ణకు అందించడం ఆనందదాయకమన్నారు. అనంతరం సోమశిల ప్రాజెక్టు తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, అబ్దుల్ రెహమాన్, రసూల్, పూలమాలవేసి ఘనంగా శాలవాలతో సన్మానించారు. అంతిమ తీర్పు రిపోర్టర్ కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, నాయకులు, కార్యకర్తలు, క్రీస్తు సంఘం సభ్యులకు రిపోర్టర్ కృష్ణ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.యస్.మూర్తి, క్రీస్తు సంఘం సభ్యులు పవన్, పాత్రికేయ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో రవాణా యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-ఉదయగిరి : వెనుకబడిన స్థానిక నియోజకవర్గం కేంద్రంలో రవాణా శాఖకు సంబంధించి యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత వాహనదారులు కోరుతున్నారు. ఆదివారం పలువురు వాహనదారులు మాట్లాడుతూ గతంలో కావలిలో ఉన్న యూనిట్ కార్యాలయాన్ని ప్రాంతీయ రవాణా కార్యాలయంగా ప్రభుత్వం మార్పు చేసి రుద్రకోటలో ఏర్పాటు ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. ఈ మార్పుతో మెట్ట ప్రాంత వాహనదారులకు మరింతగా తిప్పలు తప్పట్లేదని వాపోయారు. ఉదయగిరి సీతారాంపురం దుత్తలూరు వరికుంటపాడు మండలాలకు సంబంధించి వాహనదారులు లైసెన్సులు, ఫిట్నెస్ కొరకు 110 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి పట్టణంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 6వ రోజు పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాటర్ ట్యాంకులను శుభ్రం చేశారు అనంతరం ప్రభుత్వ పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఎస్టివర్గీకరణ కోసంఉద్యమం -యానాది సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని గిరిజన భవన్ లో యానాది సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యానాది సంఘాల నాయకులు హాజరయ్యారు.పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వచ్చే నెలలో విజయవాడలో సమావేశమై ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలి.ఇప్పటికీ అన్ని విధాలా వెనుకబడి ఉన్న యానాదులకు వర్గీకరణ ద్వారామాత్రమేన్యాయం జరుగుతుందన్నారు.అనంతరం ఉద్యమ కార్యాచరణ నిమిత్తం త్రీమెన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. కన్వీనర్లుగా కెసి పెంచలయ్య, కుడమల రామచంద్రయ్య, బాపట్ల వెంకటపతిలను ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమంలో యానాది సంఘాల నాయకులు కెసి పెంచలయ్య, వెంకటపతి, తిరుమలశెట్టి శ్రీనివాసులు, , రామచంద్రయ్య,చేవూరుసుబ్బారావు,సరస్వతమ్మ,ఉష, పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం: యుటియఫ్

విశాలాంధ్ర-కావలి: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమాల ద్వారానే సాధ్యపడుతుందని యు. టి. ఎఫ్. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, జి. వి. చలపతి శర్మలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో యు.టి.యఫ్ కావలి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల మహాసభ జరిగింది.ఈ సభకు మండల అధ్యక్షుడు ముజీబ్ అహ్మద్ అధ్యక్షతవహించిమాట్లాడారు. ప్రధానకార్యదర్శిజి.వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి వి.చెన్న క్రిష్ణయ్యలు నివేదికలను సభాముఖంగా వివరించారు. ముఖ్య అతిథులుగా యు.టి.యఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుకిలారి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ లు విచ్చేసి మాట్లాడుతూ ఉద్యమాలతోనే ఉపాధ్యాయ, ఉద్యోగసమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్ఘాటించారు. ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయ హక్కులు, సంక్షేమానికి యు.టి.యఫ్ చేసిన పోరాటాలను వివరించారు. ఉద్యమానికి, మెరుగైన వసతుల కల్పన కోసం అమరజీవులు చెన్నపాటి, అప్పారి.వెంకటస్వామి, రామిరెడ్డి చేసినసేవలను,త్యాగాలను గుర్తుచేశారు.అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి అని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక:

గౌరవ అధ్యక్షులుగా యస్.సత్యనారాయణ, అధ్యక్షులుగా ముజీబ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా జి.వేణుగోపాల్, కోశాధికారిగా పి.చెన్న క్రిష్ణయ్య తదితరులు ఈ సందర్భంగాఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐ.హెచ్.యల్ ప్రసాద్,సి.ఆర్.యం లక్ష్మి, పి.మాధవ, తోట. వెంకటేశ్వర్లుతో పాటు అధికసంఖ్యలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు. సన్మానం ఇటీవల పదవీవిరమణ పొందిన హజరత్తయయ్య,పి.అంకుల్,తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మోమేంటోలను అందజేశారు.

రక్తదానం మహాదానం..బీజేపి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు బిజెపి ఆంధ్ర ప్రదేశ్ నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా ఆదివారం ముత్తుకూరు బిజెపి కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరు రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రక్తదానం మహాదానమని మనం ఇచ్చినటువంటి రక్తం మరొకరి ప్రాణాన్ని నిలబెడుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి, వేలపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి, శరత్ కుమార్, గోపాల్ రెడ్డి, ఈపూరు శివ, సాయి కుమార్ రెడ్డి ,ఎస్టీ మోర్చా వంశి సాయి తదితరులు పాల్గొన్నారు.

బండేపల్లిలో ఘనంగా గంగమ్మ నెల పొంగళ్ళు

విశాలాంధ్ర-మనుబోలు : మండలంలోని బండేపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఘనంగా గంగమ్మ పొంగళ్ళ నిర్వహించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఈ గ్రామంలో గంగమ్మ జాతరను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. శనివారం రాత్రి అమ్మవారిని పూలతో అలంకరించి విద్యుత్ దీపాల అలంకరణలతో ఊరంతా శోభాయమానంగా దర్శన మిస్తుంది. తప్పేట్లు, బాణాసంచా సింహ వాహనంపై అమ్మవారిని గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఆదివారం ముగింపు రోజు కావడంతో అమ్మవారికి పొంగళ్ళు భారీ అన్న దానం నిర్వహించారు. గండవరం డప్పు కళాకారులు అందని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుండి గ్రామ ప్రజలు అమ్మవారిని ముక్కులు తీర్చుకోని దర్శించుకోవడం విశేషం. ఈ కార్యక్రమాన్ని దేవస్థాన కమిటీ ఆవుల నరేంద్ర బాబు, ఉడతా రవి, మల్లి, మేకల యోగేశ్వరరావు, రాధమ్మ, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

48 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఒకే వేదికపై కలవడం అటు ఆనందం ఇటు కన్నీటి భాష్పాలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం హైస్కూల్లో 1971 వ సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం కలసి ఒకరికి ఒకరు సంతోషం వ్యక్తం చేసుకున్నారు. సందర్భంగా 1971 సంవత్సరంలో చదివిన విద్యార్థులు 48 సంవత్సరాల తర్వాత ఇదే హై స్కూల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటూ మొదటగా కలవడం వాళ్ల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఒకరికొకరు ఆనందం పంచుకోవడంలో ఆ కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెల్లువెత్తాయి. ఆనందం తట్టుకోలేక ఒకరికొకరు డ్యాన్సులు వేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అప్పుడు చదివిన ఈ విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొంది ఆనందంగా ఉన్నామని తెలియజేశారు. చదివిన పాఠశాలను, చదువు చెప్పిన ఉపాధ్యాయులను మరచిపోకుండా చదివిన హైస్కూల్‌లో ఈ కార్యక్రమం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న పాఠశాలకు ఏదో విధంగా అందరం తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తామని, స్కూల్ అభివృద్ధి కోసం పాటు పడతామని హామీ ఇచ్చారు 48సంవత్సరాలు. అనంతరం కొంతమందికి సాల్వ కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. మరోసారి తెలుసుకోవడానికి ముందుగానే ప్లాన్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి. శ్రీనాథ్ రెడ్డి,ఎస్ కే నజీర్,ఈ పద్మాకర్.జంపాల ఉదయ్ భాస్కర్,ఓబులేష్, ఎస్ కే నజీర్,ఎం ప్రభాకర్,ఎం శ్రీనివాసులు,హనుమంతరావు, శ్రీధర్. స్నేహితులు కలిశారు.

శాంతిభద్రతలకు మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శాంతి భద్రతలకు ప్రాధాన్యత కల్పిస్తామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచన మేరకు కందుకూరు పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణం మండపంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా శనివారం రాత్రి కందుకూరు పోలీస్ వారు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఎన్నికల ముందు తాను హామీ ఇచ్చిన ప్రకారం పట్టణంలో ఆర్యవైశ్య సోదరులు ప్రశాంత వాతావరణంలో వ్యాపారం చేసుకునేందుకు అన్ని విధాలా తాను అండగా ఉంటానని అన్నారు.కందుకూరు పట్టణంలో ఎటువంటి దొంగతనం జరిగిన వెంటనే దానిని గుర్తించేందుకు అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీసీ కెమెరాలకు ప్రతి ఒక్కళ్ళు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గాయత్రి జ్యువెలరీలో జరిగిన దొంగతనం కేసులో కష్టపడి దొంగలను పట్టుకున్న కందుకూరు సిఐ వెంకటేశ్వరరావును వారి సిబ్బందిని అభినందించారు. కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారం చేసుకునే ప్రతి ఒక్క వ్యాపారస్తుడు, పట్టణంలో నివసించే ప్రతి ఒక్కళ్ళు తమ విలువైన వస్తువులను భద్రపరుచుకునే విషయంలో జాగ్రత్తలు వహించాలని కోరారు. సీసీ కెమెరాలు

ఉండటంవలనే గాయత్రీ జ్యువెలర్స్ లో దొంగతనం చేసిన దొంగ దొరికాడని అన్నారు. పట్టణ ఎస్ఐ సాంబశివయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రజలందరూ శాంతి భద్రతల విషయంలోనూ, ట్రాఫిక్ విషయంలోనూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. వి.పి.జి జ్యువెలర్స్ యజమాని వేముల సుకుమార్ గుప్తా సీసీ కెమెరాలు కోసం 50 వేల రూపాయల అందిస్తానని తెలిపారు. అంతకు ముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్, చక్కావెంకట కేశవరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట నరసింహం, ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, సెక్రెటరీ తుమ్మపూడి సురేష్, రామాలయం ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, వినాయక స్వామి ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ చీదెండ్ల పిచ్చయ్య తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

కథలు,నవలలతగ్గిపోయాయి శాంతి కృష్ణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సాహిత్యం సమాజానికి ఉపయోగపడేలాఉండాలని తెలుగుసాహితీవ్యవస్థాపకరాలుశాంతి కృష్ణ అన్నారు. ఆదివారం పొగతోట రామకృష్ణమఠంలోజరిగిన నెల్లూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలోసందడి అరుణ రాసిన ఆత్మీయ బంధాలు కథ సంపుటి పరిచయ సభ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కథలు, నవలలురావడం తగ్గి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారపత్రికలు దినపత్రికల్లో కూడా కథలు ప్రచురించడం లేదని ఆమె అన్నారు. గతంలో అన్ని పత్రికలు కథలను పోటీపడి నిర్వహించేవని ప్రస్తుత పరిస్థితులు ఆ విధంగా లేవన్నారు. టీవీ ఛానల్ దాటికి సాహిత్యం కొంత వెనక్కు పోయిందన్నారు. అయినా మంచి సాహిత్యానికి నేటికీ ఆదరించేవారు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. అరుణ సందడి రాసిన పుస్తకంలో సామాజిక స్పృహ ఉందని ఆమె అభినందించారు. ఆత్మీయ బంధాలు నాటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులను అద్దం పడుతున్నాయన్నారు. ఈ పుస్తకాన్ని అందరూ తప్పకుండా చదవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా రజయత్రి అరుణ సందడిని అభినందించి సత్కరించారు. ఈసమావేశానికి నెల్లూరు జిల్లారచయితల సంఘంఅధ్యక్షుడు జయప్రకాష్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలోగంగిశెట్టిశివకుమార్ ఎస్ డి నజ్మా తస్నీరు శశికళ అవ్వారు శ్రీధర్ బాబు ఏ భారతి జంజం కోదాడ రామయ్య జి విశ్వేశ్వర ప్రసాద్ మోహన్ రాజు పాల్గొన్నారు.

ఆశానికేతన్ చిన్నారులకు అన్నదానం

విశాలాంధ్ర-కావలి : కావలి రూరల్ మండలం తాళ్లపాలెం ఆశాని కేతన్ ఆశ్రమంలోని అనాధ చిన్నారులకు కావలి హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భముగా సయ్యద్. ఘనిబాషా మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు చెవురి. ప్రభయ్య తండ్రి అయిన కీర్తిశేషులు చెవురి. కోటయ్య జ్ఞాపకార్థం ఇంతటి మంచికా ర్యక్రమం నిర్వహించడం ఎంతో అభినంద నీయం అనికొనియాడారు. ప్రతి ఒక్కరు ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిరుపేదలను ఆడుకునేందుకు ముందుకు రావాలన్నారు. తదుపరి ఆశ్రమంలో చదువు కుంటున్న విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించారు. నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్స్, ఫ్రూ%ఎ%ట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, దాతలు చెవురి. ప్రభయ్య, చెవురి. విజయ, సయ్యద్. నౌషాద్ అలీ తదితరులు సేవాలందించారు. ఆశ్రమ నిర్వాహకులు సుబ్బారావు పాల్గొన్నారు.

ఏచూరి ఆశయాలను కొనసాగించాలి - మాజీ ఎమ్మెల్సీ విఠపు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ కందుకూరు లోని యుటిఎఫ్ ఆఫీసు నందు సిఐటియు జిల్లా కార్యదర్శి షేక్.సల్మా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎం.మోహన్ రావులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ లౌకికవాది,పోరాటయోధుడు సీతారాం ఏచూరి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పట్ల అవగాహన మరియు కమ్యూనిస్టు పార్టీలో అంకితభావంతో క్రిందిస్థాయి నుంచి జాతీయ కార్యదర్శిగా ఎదగడంబీవామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఏకం చేయటంలో ఆయన కీలక పాత్ర వహించారని కొనియాడారు. ఎం.మోహన్ రావు మాట్లాడుతూ ఏచూరి లేకపోవడం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అని ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడన్నారు. ఈ సంతాప సభలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కోడిపందాల స్థావరాలపై రూరల్ పోలీస్ దాడులు

విశాలాంధ్ర-కావలి : కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర రావుకీ అందిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలిసి ఆదివారం మధ్యాహ్నం సమయంలో కావలి మండలం, పెద్దవరం, పాలెం మధ్య గల అడవిలో కోడేపందేం ఆడుతున్నారని తెలిసింది. కోడి పందాలు ఆడేవారిని 12 మందిని పట్టుకుని వారి వద్ద నుండి రూ. 15,400, 4 కోళ్ళను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అదేవిదంగా మండలములో ఎక్కడైనా కోడి పందాలు, పేకాట, గంజాయి అమ్మట వంటి విషయాలు తెలిసినచో రూరల్ పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలనికోరారు.

ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఆతీశీకి అభినందనలు :మాలకొండారెడ్డి

విశాలాంధ్ర-కావలి : ప్రముఖ విద్యావేత్త సమర్థవంత మైన నాయకురాలు ఆతిశి ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించిన సందర్భంగా లోకసత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనల తో వారి సేవలను ప్రశంసించారు.. ఆంధ్ర రాష్ట్రంలోని మదనపల్లిలో ఉన్న ఋషి వాలీ స్కూల్లో ఉపాధ్యారాలు గా పని చేసి ఆమ్ ఆద్మీ పార్టీ లో అంచలంచ లు గా ఎదిగి నేడు ముఖ్యమంత్రి గా పదవి భాద్యతలు స్వీకరించి సమర్ధవంతమైన నాయకురాలి గా ఎదిగినారు.పార్టీ కి పదవులకు వన్నె తెచ్చిన ధైర్యశాలి అని ఎక్కడా వారసత్వ రాజకీయాలు లేకుండా ఉన్నంతంగా.. విద్యావంతురాలిగా స్వయంకృషి తో ఢిల్లీ ప్రజల మన్ననలను పొంది ముఖ్యమంత్రి పదవీకు వన్నె తేవాలని ఆయన కోరారు.